70 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-కవిటి: అక్రమంగా 70 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని బొలేరో వాహనంలో తరలిస్తుండగా కొజ్జిరియా జంక్షన్ వద్ద విజిలెన్స్ ఎస్సై పి. రామారావు, సి ఎస్ డి టి కే సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సమయంలో తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 70 బస్తాల్లో 3,380 కేజీలు ఉన్నాయని వాటి విలువ రూ. 1,53,790 ఉంటుందని తెలిపారు. దీంతో బొలొరా డ్రైవర్ సాలిన లక్ష్మణ,ఓనర్ అప్పలస్వామితో బియ్యం యజమాని కె. నాగరాజు పై కేసు నమోదు చేసి బియ్యం వాన వాహనాన్ని పట్టుకున్నారు. బియ్యంను, వాహనాన్ని సీజ్ చేశారు. బియ్యంను ఇచ్ఛాపురం ఎఫ్సీ గొడౌన్కు తరలించి, వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- డి వార్మింగ్ మాత్రలు వారి సంపూర్ణ ఆరోగ్యానికి సహకరిస్తాయి
- లైన్స్ ఇంటర్నేషనల్ చైర్మన్ హారికప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: విద్యార్థులలో సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోంది. అందులో భాగంగా డి వార్మింగ్ బిళ్ళల పంపిణీ చేపట్టడం ద్వారా చిన్నారులలో ఆరోగ్య పరిరక్షణకు వారి ఎదుగుదలకు అవకాశం కలుగుతుందని హర్షవల్లి లయన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు లయన్స్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ చైర్మన్ హారిక ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి వార్మింగ్ జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ మెంబరుగా హర్షవల్లి లయన్స్ క్లబ్ సోమవారం స్థానిక పురపాలక సంఘ పాఠశాలలో చిన్నారులకు డి వార్మింగ్ బిళ్ళల్ని విద్యార్థులతో మింగించడ జరిగింది. ఇవి ఇళ్లకు ఇస్తే పిల్లలు మింగక పోయే అవకాశం కూడా ఉంది కాబట్టి స్కూల్లోనే వీటిని వినియోగించాలని కోరారు. అదేవిధంగా 17వ తేదీన జిల్లా వ్యాప్తంగా మ్యాపింగ్ అప్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రివెంటివ్ మెడిసిన్ లయన్స్ ఇంటర్నే షనల్ చైర్మన్ డాక్టర్ చింతాడ కృష్ణమోహన్ లయన్ పార్వతీ శ్వరరావు లయన్ తరలి ఇంకా ఇతర సభ్యులు పాల్గొన్నారు. మాపింగ్ అప్ ప్రోగ్రాం 17వ తేదీన ఉంటుందని జిల్లా వ్యాప్తంగా ఇది జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా హర్షవల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ వావిలపల్లి జగన్నాథ నాయుడు, జోన్ చైర్పర్సన్ లయన్ కరణం శోభారాణి బృందానికి అభినందనలు తెలియజేశారు.

అచ్యుతాపురం పీహెచ్‌సీని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి మురళీకృష్ణ

విశాలాంధ్ర-జలుమూరు: మండలం అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారి టీవీ బాలమురళీకృష్ణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రోగులకు అందుతున్న వివిధ రకాల సేవలను గురించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. అసంక్రమితవ్యాధుల సర్వే మరియు ఎల్సిడిసి సర్వే తీరుతన్నులను పరిశీలించారు. అత్యవసర సమయాల్లో రోగులకు అందించవలసిన ఆక్సిజన్ సిలిండర్ల పరిస్థితిలపై అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు చెరువులో సిబ్బంది ఉండాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచనలు ఇచ్చారు. ఆయనతో పాటు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్ కుమార్, వైద్యాధికారిని సుజాత సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా కోటీశ్వరరావు నియామకం

అభినందనీయం సత్యానంద మాస్టర్

విశాలాంధ్ర-జలుమూరు: మరికొద్ది రోజుల్లో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గానికి రాష్ట్ర జంగమ సంఘం నాయకులు శ్రీకాకుళం జిల్లా జంగమ సంఘం సభ్యులందరికీ సహకారం చూపిన పూర్తి కోటేశ్వరరావు నియామకం అభినందనీయమని ప్రముఖ సాహిత్య వేత్త విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయులు జలుమూరు మండలం కరవంజ గ్రామానికి చెందిన లోకనాథం సత్యానందం మాస్టర అభినందించారు. గతంలో రాష్ట్ర జంగం సంఘ అధ్యక్షులుగా శ్రీకాకుళం జిల్లాకు ఎంతో అనుబంధం ఉండేదని అతని నిజాయితీకి ఇదే గుర్తింపుని ఒక నియోజకవర్గానికి ప్రభుత్వం పరిశీలకునుగా పంపించడం ఆనందాయకమని అన్నారు.

మొజ్జాడ యుగంధర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఏఐవైఎఫ్ శ్రీకాకుళం జిల్లా సమితి

ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యుగంధర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన మొజ్జాడ యుగంధర్ కి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు బి. సంతోష్, కొన్న శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు అర్. అరవింద్, జి. హరి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ ఐ వై ఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు శ్రీకాకుళం నగరంలో ఫిబ్రవరి 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించుకున్నారు. ఈ మహాసభలలో నూతన నాయకత్వం ఎన్నుకున్న సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా మొజ్జాడ యుగంధర్ ను ఎన్నుకున్నారు. ఈ జిల్లా నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన యుగంధర్ కు అభినందనలు తెలుపుతూ జిల్లాలో ఏఐవైఎఫ్ బలోపేతానికి కృషి చేస్తామని, రానున్న రోజులలో యువత పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లా నుండి మొట్టమొదటిసారిగా రాష్ట్ర అధ్యక్షుడుగా అవకాశం కల్పించిన సిపిఐ రాష్ట్ర సమితికి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితికి, సిపిఐ శ్రీకాకుళం జిల్లా సమితికి అభినందనలు తెలియజేశారు.

దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు భజంత్రీ. శ్రీనివాస్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం శ్రీకాకుళం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నాగావళి రెవెర్యు పార్కులో జరిగినటువంటి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు భజంత్రి. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు నగర కార్పొరేషన్లో పరిధిలో పనిచేస్తున్నటువంటి మున్సిపల్ కార్మికులు వారికి ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని గత ప్రభుత్వం అంగీకరించిన మినిట్స్ ను తక్షణం కూటమి ప్రభుత్వం అమలు చేయాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని లేని పక్షంలో దశల వారి పోరాటాలకు సిద్ధమై ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడతామని కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తాధనే నమ్మకంతోనే కార్మికులందరూ ఎన్నుకున్నారని కాబట్టి మున్సిపల్ కార్మికులందరికీ న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టీ. తిరుపతిరావు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, కళ్యాణి. అప్పలరాజు సానిటరీ మేస్త్రిల సంఘం అధ్యక్షుడు ముద్దాడ. రామారావు మున్సిపల్ యూనియన్ నాయకులు జె. గురుమూర్తి, ఎస్. పార్థసారథి, రామచంద్ర, కిరణ్, సురేష్, సోగ్గాడు, అర్జీ. గణేష్ సోషల్ మీడియా ప్రతినిధులు అరుగుల.రమణ, కళ్యాణి. తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

డి వర్మింగ్ డే విజయవంతం

జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తాడేల శ్రీకాంత్

విశాలాంధ్ర-పోలాకి: మండలంలో పలు గ్రామ ప్రాంతాల్లో నులిపురుగుల నిర్మూలనలో భాగంగా ఫిబ్రవరి 10వ తేదిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీలో భాగంగా జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తాడేల శ్రీకాంత్ డి వార్మింగ్ డే సందర్భంగా పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. అనంతరం పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలును సందర్శించి ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు ఆయన వేసి ప్రారంభించారు. డి వర్మింగ్ డే నిర్వహణ పట్ల వైద్య శాఖ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఉన్నత పాఠశాల విద్యార్థులకు హ్యాండ్ వాష్ గురించి మరియు డి వర్మింగ్ ఆవశ్యకతను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమప్రియ మాట్లాడుతూ ఈ మాత్రను ప్రతి ఆరు నెలలకు ఒకసారి వేసుకోవడం ద్వారా నులిపురుగులు నిర్మూలన చేయవచ్చని అన్నారు. డాక్టర్ నల్లి రవికుమార్, విస్తరణ అధికారి మాట్లాడుతూ మాత్రలు వేసుకొనని 2 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి 17 న మాప్ అప్ కార్యక్రమంలో భాగంగా వేయడం జరుగుతుందని 65 విద్యాసంస్థల్లోనూ మరియు 69 అంగన్వాడి సెంటర్లో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు , 7093 మంది లక్ష్యం కాగా 6954 మందికి లక్ష్యసాధన చేపట్టడమైనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ ఈశ్వరమ్మ, మంగం శేఖర్ బాబు, లక్ష్మిపర్యవేక్షకులు, ఉపకేంద్రసిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశాలు, అంగన్వాడీసిబ్బంది, పాల్గొన్నారు.

నులిపురుగు నివారణ మాత్రలు తప్పక వేసుకోవాలి

విశాలాంధ్ర-హిరమండలం: పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు వేసుకోవాలని జిల్లా వైద్య శాఖాధికారి డా. టి వి ఎస్ బాల మురళీ పిలుపునిచ్చారు. సోమవారం హిర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విచేశారు,,. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలును వైద్యధికారి డా సాయి గీత, ఫరూక్ హుస్సేన్ వైద్య సిబ్బంది పంపిణీ చేశారు. విద్యార్థులు ఎవరైనా స్కూల్ కి రాకపోతే వారికి మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో 4 లక్షల 47 వేల మంది పిల్లలు ఉన్నట్టు, పిల్లలందరూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ఎండలు అధికంగా ఉంటాయని అందరూ తరచూ మంచినీరు తాగాలన్నారు.ఈ కార్యక్రమంలోవైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండజాల్ ఆరోగ్యానికి రక్ష

విశాలాంధ్ర-పొందూరు: జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలో ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలతో పాటు ప్రైవేట్ స్కూళ్లలో1 సంవత్సరము నుండి 19 ఏళ్ల వయసు కలిగిన చిన్నారులకు ఆల్బెండ జల్ మాత్రలను ముమ్మరంగా పంచిపెట్టారు. కింతలి, తాడి వలస పిహెచ్సి పరిధిలో గల సిబ్బంది పాఠశాలలు పర్యటన చేసి నులిపురుగుల మందులు వాడకపోతే అనారోగ్య పరిస్థితులు ఈ విధంగా క్షీణిస్తుందో విపులంగా వెల్లడించారు. కార్యక్రమంలో ఎంఈఓ 1 రాములు, ఎంఈఓ 2 పట్నాన రాజారావు, తాడివలస కింతలి పీహెచ్సీ వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, హెల్త్ వర్కర్లు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొని నులుపురుగుల దినోత్సవాలు జరుపుకున్నారు.

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలంలోని అన్ని పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం జాతీయ డీ వార్మింగ్ డే సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు వేయించడం జరిగింది. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో కె. శ్రీనివాస రెడ్డి,రాజపురం పీహెచ్సీ వైద్యులు శశిదర్ విద్యార్థులందరికీ దగ్గరుండి నులిపురుగుల మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో ఈవో జి.వీరభద్రస్వామి, హెచ్ఎం మల్లేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్విజే విద్యాసంస్థలలో... మండల కేంద్రంలోని ఎస్విజే విద్యాసంస్థలలో డి వార్మింగ్ డే సందర్భంగా విద్యార్థులకు డీ వార్మింగ్ మాత్రలను స్థానిక వైద్య సిబ్బంది పంపిణి చేశారు. నులిపురుగుల నివారణకై విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, హాని కలిగించె ఆహార పదార్థాలను, అపరిసుభ్రమైన తినుబండారాలను తినరాదని ఎస్విజే విద్యాసంస్థల చైర్మన్ బెందాళం ప్రసాదరావు (కింగ్) విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జగ్గారావు, పరిపాల అధికారి జోష్, భీమారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యన్న పాత్రుడు మాటలను వెనుక్కుతీసుకోవాలి

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గిరిజనులకు చుల కనగా చేసి మాట్లాడిన మాటలను తక్షణమే వెనుకకు తీసుకోవాలని గిరిజన సంఘాల జిల్లా జేఏసి అధ్యక్షుడు సవర రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం కాశీబుగ్గలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు వజ్రాయుధమైన 1/70 చట్టం నిర్వీర్యం చేసేందుకు చూస్తున్నారని, అవసరమైతే గిరిజన చట్టాలను పటిష్టం చేయాలే తప్ప గిరిజనులను కించపరిచే విధంగా మాట్లాడం దారుణమన్నారు. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం వారితో పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రోత్సాహం అందించాలన్నారు. టూరిజం ప్రాంతాల్లో గిరిజనులతో స్టాల్స్, హోటల్స్ పెట్టించే ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాటలకు రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు మన్యం జిల్లాలో నేడు, రేపు బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్ర రాజు, ఎం జగ్గారావు, వి భాగ్యరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగులు మందులు వేసిన డాక్టర్ సుధీర్

విశాలాంధ్ర-సంతబమ్మాలి: ప్రపంచ నులి పురుగులు నివారణ దినోత్సవం సంద ర్భంగా, సోమవారం దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దండు గోపాలపురం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధీర్, నులిపురుగు మందులను వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థు లతో సమావేశమై నులిపురుగులు ఎలా ఏర్పడుతాయి, వాటివలన కలుగుతున్న అనారోగ్య సమస్యలను వివరిస్తూ, వీటిని అరికట్టుటకు కేంద్ర ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం అనే కార్యమాన్ని చేపట్టారని అన్నారు. కార్యమములో ప్రధానోపా ధ్యాయులు కోత. చైతన్య, ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, శ్రీనివాసరావు, దయాసాగర్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ఉమా స్వయంభువేశ్వర స్వామి 12వ వార్షికోత్సవం

అన్న వితరణలో పాల్గొన్న ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని రావులవలస పంచాయితీ గుండివిల్లిపేట (శ్రీరాంపురం) గ్రామంలో శ్రీ ఉమా స్వయంభువేశ్వర స్వామివారి 12వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. గ్రామ పురోహితులు, వనమాలి శాంతారావు శర్మ, అలయ అర్చకులు, స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సహస్ర పార్థివ లింగార్చన నిర్వహించారు. అలాగే స్వామివారికి పలు రకాల పళ్ళతో అభిషేకం చేసి, వివిధ రకాల పుష్పాలతో అర్చన చేశారు. మధ్యాహ్నం అన్నవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి వార్షిక కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామి వారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

ప్రధాన నీటి సరఫరా కేంద్రం వద్ద కు జెడ్పి సీఈఓ

విశాలాంధ్ర-హిరమండలం: జిల్లా పరిషత్ సి ఈ ఓ కే వి ఎస్ శ్రీధర్ రాజా సోమవారం హిరమండలం మేజర్ పంచాయతీ కి చెందిన ప్రధాన నీటి సరఫరా కేంద్రం ను ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్, ఈఓ పి ఆర్ డి డి గోవిందరావు, పంచాయతీ ఈఓ టి హరికృష్ణ ల తో కలసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కొద్దీ రోజులు గా పంచాయతీ లోని త్రాగు నీటి కొళాయి లు ద్వారా నీరు బురద లు రావడం తో ప్రజలు తాగేందుకు ఇబ్బందిగా ఉండడం తో పంచాయతీ ఈఓ, ఎంపీడీఓ తో కలసి పరిశీలన చేశారు. గొట్టా బేరేజ్ వద్ద ఉన్న నీటి సరఫరా కేంద్రం వద్ద పంపు హౌస్, నది లోని నీటి ని పరిశీలన చేశారు. అంతకు ముందు హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు నులి పురుగుల దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది తో కలసి అల్బండాజోల్ మాత్రాలను విద్యార్థుల కు మిగించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ రాంబాబు కె, హెచ్ ఎం టి కేశవ రావు తదితరులు పాల్గొన్నారు.

అనధికార లే ఔట్లతో వ్యాపారం ... అక్రమార్కుల వరం

- మోసపోతున్న సామాన్య జనం
- చోద్యం చూస్తున్న అధికార గణం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరానికి ఆనుకొని ఉన్న కుశాలపురం రెవెన్యూ లో అక్రమ లేఔట్ లు వెలుస్తున్నాయి. ఈ ఏరియాలో భూములు రేట్లు అమాంతంగా పెరిగిపోవడం అక్రమార్కులకి వరంలా మారింది. ఈ ప్రాంతం మున్సిపల్ పరిధిలో కలవడం భూములు అక్రమ లేఔట్లకి అడ్డాగా మారిందని స్థానికులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే ఎచ్చెర్ల మండలంలో ఉన్న కుశాలపురం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 171 లో 30 అందులో ఉన్న భూమిని కొందరు ఎటువంటి నగరపాలక సంస్థ అనుమతికానీ, సుడా అనుమతి కానీ తీసుకోకుండా గుట్టుచప్పుడు కాకుండా రోడ్లు వేయడం చిన్న చిన్న ముక్కలుగా విడదీసి దానికి రాళ్లు పాతి కొన్ని కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. కొనుగోలుదారులు ను కూడా మోసం చేసినట్లు తెలుస్తోంది. వీళ్ళు ఎంతలా బరితెగించారంటే అన్ని పర్మిషన్స్ కి పెట్టుకున్నామని ఫేక్ డాక్యుమెంట్లు చూపించి కొనుగోలుదారులకి బురిడీ కొట్టించే పరిస్థితి ఉందనీ కొందరు అంటున్నారు. అయితే ఇంతలా ఈ భూదందా కొనసాగుతుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా రోడ్లు బహిరంగంగా ఏర్పాటు చేసుకొని భూమి అమ్మకాలకు పెడుతుంటే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సుడా అధికారులు కళ్ళు మూసుకున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారో.. నటిస్తున్నారో అర్థం కావడం లేదు కానీ అనధికార లే అవుట్ లతో మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ఇలాంటి అనధికార లే ఔట్ ల మీద చర్యలు తీసుకోక పోతే సామాన్యులు నష్టపోతూనే ఉంటారని అంటున్నారు.

రేషన్ షాపులు తనిఖీ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలంలోని జగతి, బెజ్జిపుట్టుగ గ్రామాల్లోని రేషన్ షాపులను సోమవారం సిఎస్డిటి కే సంతోష్కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ కార్డులు, గొడౌన్లో ఉన్న సరుకును పరిశీలించారు. అన్ని సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగతి, బెజ్జిపుట్టుగ డీలర్లు పూడి జగదీశ్వరరావు, బొడ్డ మోహనరావు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థులు విజయం

విశాలాంధ్ర-సోంపేట: శ్రీకాకుళంలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి గ్రిక్స్‌పోటీల్లో సోంపేట మండలం బేసిరామ చంద్రాపురం ఉన్నత పాఠశాల విద్యార్థిని శాసనపురి శైలజ షార్ట్‌పుట్, డిస్కస్‌త్రో రెండు విభాగాల్లో ప్రథమ స్థానం సాధించింది. అలాగే లాంగ్‌జంప్‌లో జిల్లాస్థాయిలో 4వ స్థానం సాధించింది. 1500 మీటర్ల పరుగు పందెంలో 7వ తరగతి విద్యార్థి సుబుద్ధి శ్రీకాంత్ 4వ స్థానంలో నిలిచాడు. ఫిజికల్ డైరెక్టర్ పి.పద్మావతి, ఉపాధ్యాయ సిబ్బంది విజేతలను అభినందించారు.

అన్నిరంగాల్లో సమన్వయంతో పనిచేయండి : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-పోలాకి: మండలంలో అన్ని రంగాల్లో సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి అన్నారు. సోమవారం ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు అధ్యక్షతన జరిగిన పోలాకి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా హామీలు ఇప్పుడు చెప్పలేమని పేర్కొన్నారు. ఏదిఏమైన ఫ్పటికీ ఎన్నికల కోడ్ అయిన తర్వాత సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి సాగునీరు అందించే ప్రక్రియ కొనసాగు తుందన్నారు. సర్పంచ్ మజ్జి రమణమ్మ మాట్లాడుతూ వ్యవసాయ అసిస్టెంట్ మండల హెడ్ క్వార్టర్లో లేరని డిప్యూటేషన్ పై వేరొక చోట వెళ్లడంతో ఎరువులు విత్తనాలు రైతులకు సరిగ్గా సర్దుబాటు కావటం లేదని వ్యవసాయ అసిస్టెంట్లు నియమించాలని ఎమ్మెల్యే కు ఆమె తెలిపారు. ముందుగా ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో ఎంపిడిఒ రవికుమార్ ఎపిఎం రాజారావు చేసిన సేవలకు కలెక్టర్ ఉత్తమ అవార్డులు లభించటంతో ఎమ్మెల్యేచే దుస్సాలువతో సత్కారించారు. కార్యక్రమంలో జడ్పిటిసి ధర్మాన కృష్ణ చైతన్య ఎంపీడీవో రవికుమార్ వైస్ ఎంపీపీ కోట అప్పారావు కె తాతారావు సూపరిండెంట్ సూర్య ప్రకాష్ ప్రాజెక్టు అధికారి నాగమణి సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆ భవనాలకు అనుమతులు ఎక్కడ?

- పార్కింగ్ లేకున్నా మాల్, కన్వెన్షన్ నిర్వహణ
- నిబంధనల కు విరుద్ధం అయినా పట్టని వైనం
- అనధికారం అని తెలిసినా విద్యుత్ మీటర్లు ఏర్పాటు
- మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్

కనీస పార్కింగ్ స్థలం కూడా లేకుండా నిర్మించిన కన్వెన్షన్

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస పట్టణంలో అనధికారిక నిర్మాణాలు రోజు రోజుకి జోరందుకు ఉంటున్నాయి. ప్రధాన రహదారికి ఆనుకుని పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతంలో ఒక ప్రముఖ బిల్డర్ ఎటువంటి అనుమతులు లేని కన్వెన్షన్ భవనాన్ని నిర్మాణం చేస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు కనీస చర్యలు తీసుకునేందుకు వెనుకంజ వేస్తున్నారు. రెగ్యులర్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లిపోయారు. దీంతో సచివాలయ కార్యదర్శిని టౌన్ ప్లానింగ్ అధికారిగా బాధ్యతలు అప్పగించారు. మున్సిపల్ సిబ్బందితోపాటు స్థానిక నాయకులు బిల్డర్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. శుభకార్యాలు నిర్వహించుకునేందుకు వినియోగించే కళ్యాణ మండపం కనీస బిల్డింగ్ బైలాస్ పాటించకుండా సెట్ బ్యాక్ లు విడిచిపెట్టకుండా ఫుట్ పాత్ ఫోర్టుకో ఏర్పాటు చేసినప్పటికీ కొంతమంది అధికారులు నాయకులు దగ్గరుండి నిర్మాణం చేపట్టిన బిల్డర్ కు సహకరించడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే పట్టణంలో మరో షాపింగ్ మాల్ నిర్మాణం చేపట్టారు. ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఈ షాపింగ్ మాల్ నిర్మాణం కూడా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో అధికారులు వైఫల్యం చెందినట్లు తెలుస్తోంది. వీటి నిర్మాణాలకి కమర్షియ ల్ పర్పస్ లో అనుతుల కి దరఖాస్తు చేసుకున్నారు. నాలుగేళ్లు అయినప్పటికీ నిర్మాణ పనులు పూర్తికాలేదు. అయినప్పటికీ మూడేళ్లు దాటిన తర్వాత తిరిగి అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంది. అంతేకాకుండా ఒక అడుగు ముందుకు వేసి విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వ స్థలం లో అ భవనానికి సరిపడా విద్యుత్ సౌకర్యం అందించేందుకు మెయిన్ కూడా ఏర్పాటు చేయడం పై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్డర్ అటు మునిసిపల్ అధికారులను ఇటు విద్యుత్ శాఖ వారిని అలాగే స్థానిక నాయకులను సమన్వయం చేసి తన నిర్మాణానికి అడ్డు రాకుండా కొంత మొత్తాలను చెల్లించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో భవన నిర్మాణాల్లో అనుమతులు లేనప్పటికీ చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనుకంజ వేయడంతో ఆరోపణలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. ఈ భవనాలకు వచ్చే వినియోగదారులకు కనీసం వాహనాలు నిలుపు చేసుకునేందుకు కూడా స్థలం లేకపోవడం దీన్ని మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించటం వెనుక దాగి ఉన్న అంతర్గత అంశాన్ని ఉన్నతాధికారులే ఛేదించాల్సి ఉంది. మున్సిపల్ అధికారులు మామూలు మత్తులో జరుగుతున్నట్టు విమర్శలు ఉన్నాయి. పట్టణ ప్రధాన రహదారి గుండా పలు అక్రమ నిర్మాణాలు ఉన్నప్పటికీ యజమానుల నుంచి కొంత మొత్తంలో వసూలు చేసి శిస్తుల పేరిట అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని విమర్శ వినిపిస్తుంది. ఏది మైనప్పటికీ అటు పాలకులు, ఇటు అధికారులు సమయంతో వ్యవహరించి పట్టణంలోని అనధికార నిర్మాణాలపై చర్యలు చేపట్టవలసి ఉంది. అలాగే ఫుట్ పాత్ అక్రమణ తొలగించి వాహనదారులకు ఊరట కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఫుట్ పాత్ పైనే నిర్మాణాలు చేపట్టిన షాపింగ్ మాల్

ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

విశాలాంధ్ర -జలుమూరు: జలుమూరు మండలం చిన్నదూగాం జంక్షన్లో గల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. స్థానిక పురోహితులు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో స్థానికులు పలువురు దంపతులు వివాహ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి రాధాకృష్ణ స్వామివారిని పువ్వులతో అలంకరించి పాల్గొన్నారు.

రాజులు నాటి చెరువుల ఆక్రమణలపై తూతూ మంత్రంగా సర్వే

విశాలాంధ్ర -జలుమూరు: ఒడిస్సా రాష్ట్రం పర్లాకిమిడి రాజులు శతాబ్దాల క్రితం నిర్మించిన సారవకోట మండలం రంగసాగరం సారవకోట పాతపట్నం మండల సరిహద్దులో గల తెంబూరు అసర్ల సాగరం అక్రమ ఆక్రమణ గురవుతుందని కాలగర్భంలో కలిసిపోతున్న రాజులనాటి చెరువులనే వార్త నెల క్రితం విశాలాంధ్ర పత్రికల్లో ప్రచురణ కావడం తక్షణమే సంబంధిత అధికారులు హుటాహుటిన చెరువు గట్లు నుండి చూసి సర్వే చేస్తున్నామని చెప్పి నెలలు గడుస్తున్న ఆ సమస్యను మరిచారని అనేక ప్రాంతాల ప్రజలు విమర్శిస్తున్నారు.

రంగసాగరం 300ఎకరాల పైబడి చెరువు గర్భం గల ఈ నీటి ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అంతేగాని దిగువ ప్రాంత రైతులు తెలిపారు తెంబూరు అసర్ల సాగరం 800 ఎకరాల గర్భం కలిగి ఉండేదని దిగువనున్న పలు మండల పరిధి గ్రామాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు అందించేదని అటువంటి చెరువు చుట్టుపక్కల ఆక్రమణ గురైందని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి అటువంటి మహానుభావులు చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్మించిన ఈ సాగరాలు రోజురోజుకు కాలగర్భంలో కలిసిపోతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ చెరువులపై సర్వే చేసి జిల్లా యంత్రాంగానికి పంపించమని గతంలో మండల స్థాయి అధికారులు తెలియజేశారు ఏది ఏమైనా భావితరాలకు ఇటువంటి చెరువులో ఆదర్శంగా నిలవాలని పలువురు పెద్దలు అభిప్రాయ వ్యక్తపరిచారు.

తహశీల్దార్ కార్యాలయం పని తీరుపై ప్రజల అసంతృప్తి

విశాలాంధ్ర -మందస: మందస చరిత్రలో లేని విధంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం సిబ్బంది పనితీరుపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని మేధావులు, రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు అంటున్నారు.ప్రజలు నేరుగా కార్యాలయానికి వెళ్లి వినతి పత్రాలు అందించాలన్నా కార్యాలయానికి ప్రవేశం లేదు.ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి ఏనాడూ లేదు. ఈ కార్యాలయంలో పనులు కావాలంటే వేలాది రూపాయలు ధర పలుకు తుండడంతో ప్రజలు ,రైతులు భయపడుతున్నారు.దానికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఇక్కడ రైతులకు సంబంధించిన మ్యూటేషన్లు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు కావడం లేదు.ఒక్కొక్క పనికి ఒక్కోక్క రేటు పలుకు తుండడంతో ప్రజలు,రైతులు కార్యాలయానికి వెళ్లేందుకు భయపడుతున్నారు కుటుంబ సభ్యుల ధ్రువ పత్రాలు విద్యార్థులకు మంజూరు చేయాల్సిన జనన ధ్రువ పత్రలుమంజూరు చేయడం లేదు.నెలలు తరబడి కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా కని కరం లేకుండా పోయింది.ఇక్కడ పౌరసేవలు పూర్తిగా మృగ్యం మీ కోసం కార్యక్రమంలో ప్రజలు నుంచి వచ్చిన పిర్యాదులు పరిష్కారం కానీ పరిస్థితి నెలకొంది .కార్యాలయంలో ఉద్యోగులకు స్వేచ్ఛ లేక పోవడంతో ఇద్దరు ఉద్యోగులు దీర్ఘ కాలిక సెలవులు పెట్టేసారు. కార్యాలయంలో ఉద్యోగులు మధ్య సమన్వయం లేదు. వి ఆర్ ఓ లు కొరత ఉండడంతో డిపుటేషన్లపై అనేక బాధ్యతలు చేపట్టి తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.మందస మండలం బాలిగాం గ్రామానికి చెందిన రైతులు చమళ్ళ కృష్ణ మోహన్ తిరుపతిరావు తహశీల్దారు కార్యాలయం పై సి ఎం కార్యాలయానికి పిర్యాదు చేసారు. మ్యూటేషన్ మంజురు కోసం వేలాది రూపాయలు డిమాండ్ చేసినట్టు ఆ పిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై శ్రీకాకుళం జాయింట్ కలెక్టరు ఇటీవల ఇక్కడి కార్యాలయానికి వచ్చి విచారణ జరిపారు. ఈ నేపథ్యంలో తహశీల్దారు పై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో బాలిగాం వి ఆర్ ఓ రామచంద్ర రావు దీర్ఘ కాలిక సెలవులో వెళ్ళారు.అని ప్రచారం లో ఉంది. మ్యూటేషన్లు మంజూరు వ్యవహారంలో జరుగుతున్న జాప్యం పై బాధ్య లయిన ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు ఉన్నతాధికారులు జారీ చేసినట్టు ప్రచారం జరుగుతోంది.

ఆఫ్ షోర్ రిజర్వాయర్ త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

వంశదార ఎస్ఇ పి.వెంకట తిరుపతిరావు

విశాలాంధ్ర -పలాస: పలాస మండలం రేగులపాడు వద్ద నిర్మాణంలో ఉన్న ఆఫ్ షోర్ రిజర్వాయర్ ను పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని వంశదార ప్రోజెక్టు జిల్లా ఎస్.ఇ. పి.వెంకట తిరుపతి రావు వెల్లడించారు.సోమవారం పలాస మండలం రేగులపాడులో ఆఫ్ షోర్ రిజర్వాయర్ ను ఆయన అధికారులు, నీటి సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫ్ షోర్ రిజర్వాయర్ ఇప్పటి వరకు ఎంత శాతం పూర్తయింది....? వరద కాలువ ఎన్ని కిలోమీటర్లు మేర నిర్మాణం చేపట్టాలి......? ఇప్పటి వరకు ఎన్ని కిలోమీటర్లలో పనులు జరిగాయి....? నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించడం జరిగిందా....? లేదా...? తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై వంశదార ఇఇ శేఖర్ బాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రోజెక్టు 45 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మెళియాపుట్టి మండలం చాపర నుంచి పలాస మండలం రేగులపాడు వరకు 13.5 కిలోమీటర్లు వరద కాలువ నిర్మాణం చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 6.9 కిలోమీటర్లు మేర కాలువ నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కోలనీ సమస్యలు ఉన్నాయని, కోలనీ ప్రాంతాలలో మౌళిక సదుపాయాలు కల్పించలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పలాస మండలం రేగులపాడు నిర్వాసితులకు గతంలో అధికారులు ఇచ్చిన వారికే మరల నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, వారి నుంచి తిరిగి డబ్బులు రికవరీ చేయాల్సి ఉందన్నారు. కొంత మంది నిర్వాసితులకు ఇంకా స్థలం కేటాయించాల్సి ఉందన్నారు. అనంతరం ఎస్ఇ మాట్లాడుతూ ఆఫ్ షోర్ ప్రాజెక్టు పూర్తి నివేదికను తనకు అందించాలని అధికారులకు అదేశించారు. ప్రభుత్వం ఆఫ్ షోర్ పూర్తి చేసేందుకు ఉత్సాహంగా ఉందని ఆదిశగా అధికారులు కూడా పూర్తి స్థాయిలో వివరాలను సేకరించి, ప్రోజెక్టు పనులలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా పనిచేయాలన్నారు. ఆఫ్ షోర్ ను పూర్తి చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రులు దృష్టికి తీసుకువెళ్లారని నిర్మాణం కోసం నిధులు కూడా కేటాయించడం జరిగిందని దీని నిర్మాణంపై వారు ఎంతో శ్రద్ద వహిస్తున్న నేపథ్యంలో అధికారులు కూడా అంతే శ్రద్ధతో పనులు పూర్త చేసేందుకు చొరవ చూపాలని అధికారులకు సూచించారు. అనంతరం వంశదార ప్రోజెక్టు ఎస్ఇ పి.వెంకటతిరుపతిరావుకు నీటిసంఘం నాయకులు ఘనంగా సన్మానించి మీ హయాంలోనయినా ప్రోజెక్టును పూర్తి చేయాలని కోరారు. రానున్న ఖరీఫ్ నాటికి వంశదార శివారు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంశదార డిఇలు కె.నవీన్, వి. సుధాకర్, ఎఇలు రాజశేఖర్, మీనాక్షి, నీటిసంఘం డిస్ట్రిబ్యూటర్ అధ్యక్షులు గొనప నిరంజన్, నీటి సంఘాల అధ్యక్షులు వరిశ తారకేశ్వరరావు, శిష్టు మురళీ క్రిష్ణ, సల్లా విశ్వనాధం, అధికారులు, టిడిపి నాయకులు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన...పదిమందికి సహకారం నా అభిమతం

- దేవీ ఉపాసకులు స్వామిరవిచంద్ర వర్మ

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట: మానవ జన్మ ఎంతో పవిత్రమైనదని అనేక లక్షలాది జీవరాశుల్లో మనము అయినప్పటికీ అన్ని జీవరాసులు మూగవి ఒక్క మానవుడు కే ఈ అవకాశాన్ని ఆ భగవంతుడు అందజేశాడని చాపరాయి కి చెందిన దేవీ ఉపాసకులు స్వామి రవి చంద్ర వర్మ అన్నారు. సారవకోట మండలం కిన్నెరవాడ గ్రామానికి వచ్చిన సందర్భంగా చంద్ర వర్మ సోమవారం కలసిన విశాలాంధ్ర రిపోర్టర్ తో మాట్లాడారు. గత 15 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక చింతనతో అనేక ప్రాంతాలు సందర్శించి అనేకమంది స్వామీజీలతో కలసి వారి ఆశీస్సులు ఆశయాలు మరిన్ని విషయాలు నేర్చుకోగలిగానని అన్నారు. అంతే కాకుండా చాపరాయగూడలో గత రెండు సంవత్సరాలుగా ఆశ్రమాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. అక్కడ శ్రీశ్రీశ్రీ మండలం తల్లి స్వయంభుగా వెలసిందని అమ్మను ఆదరించుతూ అమ్మ ఆశీస్సులతో ఉపాసన చేపట్టినట్లు స్వామీజీ తెలిపారు. ఇక్కడ వచ్చేవారికి అన్నదానం ఆయుర్వేదం పసర మందులు మందు తాగే వాళ్లకు మందు మానిపించడం వంటి ప్రత్యేక కార్యక్రమాల్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆశ్రమానికి జిల్లా నలు మూలల నుండి అనేకమంది భక్తులు వచ్చి దర్శిస్తున్నారని అన్నారు. నాలో ఏమీ లేదు నిమిత్తమాత్రులమనే అన్నారు. మానవజన్మయితినందుకు కాస్త సార్థకత చేసుకుందామని లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు.

ముగిసిన పరిషత్ నాటికలు పోటీలు

- చివరి రోజు ఆకట్టుకున్న నాటిక ప్రదర్శనలు

విశాలాంధ్ర -కవిటి: మండలం బొరివంకలో కళింగ సీమ కళాపీఠం ఆధ్వర్యంలో బల్లెడ అనసూయమ్మ స్మారక ఆహ్వానిత ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు సోమవారం ప్రదర్శనలతో ముగిసాయి. చివర రోజు ప్రదర్శించిన నాటికలు ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో భాగంగా మొదటగా ప్రదర్శించిన అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి ' ఇంద్రప్రస్థం ' నాటిక ఆధ్యాంతం ఆకట్టుకుంది. ప్రేమ అనేది సృష్టిలో గొప్పదే... కానీ... ఆ ప్రేమలు హర్షించే విధంగా కన్పించాలే తప్ప అనాలోచితంగా వెర్రిగా పరుగెడితే జీవితం,విలువలు నాశనం అయిపోతాయి అనేది ఈ నాటిక సారాంశం.

ఈనాటికను స్మిత రచించగా రవీంద్ర రడ్డి దర్శకత్వం వహించారు. రెండవ ప్రదర్శనగా సౌజన్య కళా స్రవంతి ఉత్తరాంధ్ర వారి 'దేవరాగం' నాటికను ప్రదర్శించారు.రక్త సంబంధాలు, పేగు బందాలు, అనుబంధాలు అనే మానవ సంబంధాలు.. మనిషి సహజ లక్షణాలు వీటన్నింటిని మించిన బంధం మనిషి నుండి మరో మనిషికి జన్మనిచ్చిన కణబంధం.. ఇది చాలా బలమైనది. ఇది తల్లిదండ్రులకి వారి సంతానానికి మాత్రమే పరిమితం. పరస్పరాదీనం. ఈ బంధం విచ్చిన్నమైతే తల్లిదండ్రులకి వృద్ధాప్యం శాపం అవుతుంది. విడవకుండా కంటికి రెప్పలా కనిపెట్టుకుని ఉండే ఆ వృద్ధాప్యమే ఆ తల్లిదండ్రులకి మధురమైన మలిదశలోని బాల్యం అవుతుందని చెప్పడమే ఈ "దేవరాగం" నాటిక సారాంశం.మూల కథ సలీం అందించగా నాటకీకరణ, దర్శకత్వాన్ని కేకేఎల్ స్వామి వహించారు.

అనంతరం మూడవ నాటిక ప్రత్యేక ప్రదర్శనగా ప్రదర్శించిన కింతల వారి సౌజన్యంతో శర్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం, బొరివంక వారి 50వ ప్రదర్శనగా ' కొత్త పరిమళం ' అనే నాటికను ప్రదర్శించారు ఈ నాటికకు మూల కథ కె.శ్రీనివాసరావు అందించగా నాటకీకరణను కేకేఎల్ స్వామి,దర్శకత్వాన్ని బిఎంఎస్ పట్నాయక్ నిర్వహించారు.ఈ నాటికలకు న్యాయ నిర్ణేతలుగా మనాపురం సత్యన్నారాయణ, కోరుకొండ బ్రహ్మానందం, కేవి.మంగరావు లు వ్యవహరించారు.ఈ సందర్భంగా పలువురిని కళింగ సీమ కళా పీఠం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఎంఎస్ఎంఈ సర్వే గుర్తింపు కార్డులతో ప్రయోజనాలు

విశాలాంధ్ర -పొందూరు: ప్రభుత్వం పరిశ్రమలశాఖ, స్థానిక ప్రభుత్వ అధికాలరు సహకారంతో నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈ సర్వే ద్వారా అందిస్తున్న గుర్తింపు కార్డులతో చిన్నవ్యాపారులకు ప్రయోజనాలు కలుగుతాయని పరిశ్రమల శాఖ జనరల్మేనేజర్ విజయరత్నం అన్నారు. మండల కేంద్రం పొందూరులో సోమవారం ఎంఎస్ఎంఈ సర్వే నిర్వహించారు. ప్రభుత్వం పరిశ్రమల స్థాపన ఇతర విధానాలు అవలంభించేందుకు వ్యాపారులకు, చిన్న పరిశ్రమలకు, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం విదానాలు దగ్గర చేసేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు.. చిన్నవ్యాపారులు. చిన్న హోటల్స్, ఇతర వ్యాపారాలు, చిన్న పరిశ్రమలను ఈ సర్వే ద్వారా గుర్తించడం జరుగుతుం దన్నారు. ఈ సర్వేలో పరిశ్రమల శాఖ డీడీ ఉమామహేశ్వరి, ఏడీ రఘునాథ్, ఎంపీడీవో మన్మథ రావు, ఈవో మోహన్ బాబు తదితరులు ఉన్నారు.

పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ

విశాలాంధ్ర -జలుమూరు: మండల కేంద్రం సారవకోట అంగన్వాడి ఒకటి, రెండవ కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం కేంద్రంలో ఉన్న పిల్లలకు మండల అభివృద్ధి అధికారి పివివి ఎం.మోహన్ కుమార్ నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఆయనతో పాటు పంచాయతీ విస్తరణ అధికారి ఏ.ప్రభాకర్‌రావు, అంగన్వాడీ పర్యవేక్షణ అధికారిణి సుజాత, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. జలుమూరు మండలం సవిరిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వివిధ హైస్కూల్లో వైద్యాధికారి ఈ.గురునాధరావు పర్యవేక్షణలో నులిపురుగుల నివారణ మందులు పంపిణీ జరిగింది. 31 పాఠశాలలో 31 అంగన్వాడీ కేంద్రాల్లో 2178 మంది పిల్లలకు 2107మందికి పిల్లలకు వేసినట్లు పర్యవేక్షణ అధికారి శిమ్మ సోమేశ్వర తెలిపారు.

సత్యసాయి మందిరం నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - హిరమండలం: సోమవారం హిరమండలం దేవరశెట్టి వీధిలో ఉన్న శ్రీ సత్య సాయి మందిరపునర్ నిర్మాణ నిమిత్తం హిరమండలం ప్రముఖ బట్టలు వ్యాపారవేత్తగుప్త గారి సంతోష్ అదేనండి అందవరం సంతోష్ గుప్తా సోమవారం హిరమండలం శ్రీ సత్యసాయి సేవా సంఘం అధ్యక్షులు అందవరం అబ్బాయికి ఒక లక్ష రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా సంతోష్ గుప్తా మాట్లాడుతూ నా తండ్రి ఎంతో స్ఫూర్తిదాయకులని తన తండ్రి గుప్తా నాగేశ్వరరావు జ్ఞాపకార్థం నూతన మందిర నిర్మాణ నిమిత్తం ఈ చెక్కును అందజేస్తున్నానని భవిష్యత్తులో మందిర నిర్మాణంలో తన వంతు సహాయ సహకారాలను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సెక్రెటరీ అందవరం బుచ్చబ్బాయి, జోనర్ కన్వీనర్ బెహరా సురేష్ (చంటి మాస్టారు), సభ్యులు కూర్మనాథ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మందస వైసిపి అధ్యక్షులుగా జానకి రెడ్డి

విశాలాంధ్ర -పలాస/మందస: మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా సీనియర్ నాయకులు దల్లి జానకి రెడ్డి నియమితులయ్యారు.

సోమవారం కాశీబుగ్గ ప్రగతి భవన్‌లో జరిగిన సమావేశంలో మందస మండల వైసీపీ కార్యవర్గం, నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు ఈ సందర్భంగా జానకి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జానకి రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కు,మందస మండలం వైసీపీ కార్యవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని అన్నారు. మాజీ మండల అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, జిల్లా సెక్రటరీ బత్తిన హెమేశ్వరరావు, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, మహిళా ప్రతినిధి బల్ల లీలా కుమారి, మాజీ ఎంపీపీ సవర కామేష్, మాజీ జడ్పీటీసీ అందాల శేషగిరి, మందస సర్పంచులు సంఘం అధ్యక్షులు సురేష్ పాణిగ్రహీ, వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ బోర్డ్ మెంబెర్ బత్తిన లక్ష్మణ్, సర్పంచులు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షులను అభినందించారు.

వ్యవసాయశాఖ కార్యాలయాన్ని అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర -పలాస: పలాస వ్యవసాయశాఖ కార్యాలయాన్ని అభివృద్ధి చేయాలని రైతు సంఘ నాయకులు తెప్పల అజయ్ కుమార్, తమ్మినాన భాస్కరరావులు కోరారు. ఈ మేరకు సోమవారం పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా ఏళ్ళుగా పలాస వ్యవసాయశాఖ కార్యాలయం పట్టణ నడిబొడ్డున ఉందని, ప్రస్తుతం భవనం శిధిలావస్థకు చేరుకుందన్నారు. భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ఉందన్నారు. ఆ కార్యాలయంలో అధికారులు విధులు నిర్వహించేందుకు, రైతులు వెళ్లేందుకు భయాందోళన చెందుతున్నారన్నారు. కార్యాలయం చుట్టూ రక్షణ గోడ లేదని ప్రస్తుతం ఉన్న కార్యాలయ స్థలం అన్యాక్రాంతం గురయ్యే పరిస్థితి ఉందని తక్షణమే వ్యవసాయశాఖ కార్యాలయానికి నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. వారితో పాటు రైతు సంఘ నాయకులు కె.బాలాజీ, కె.హేమసూధనబీ డి.రామక్రిష్ణ, డి.ప్రసాదరావు, కె.తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

భావనపాడు మెరైన్ పీఎస్ కానిస్టేబుల్‌గా వెంకట్రావు

విశాలాంధ్ర - సంతబొమ్మాలి: సంతబొమ్మాలి మండలం భావనపాడు మెరైన్ పోలీస్ స్టేషన్‌కు పోలీస్ కానిస్టేబుల్ వెంకట్రావు బదిలీపై వచ్చారు. గతంలో బారువ మెరైన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఆయన ఈనెల 9న బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. కానిస్టేబుల్ వెంకట్రావు సంతబొమ్మాలి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రజాప్రనిధులు అధికారులతో ప్రశంసలు పొందారు.

క్షతగాత్రులకు చేయూతనిచ్చిన స్పందన ఫౌండేషన్

విశాలాంధ్ర - సంతబొమ్మాలి: సంతబొమ్మాలి మండలం బడేకుప్పన్నపేట కార్య స్థానం గా పనిచేస్తున్న కేపి స్పందన ఫౌండేషన్ మలగాం పంచాయతీ సూరాడవాని పేటబి గ్రామానికి చెందిన పెరాలసిస్, మానసిక వికలాంగ పేషెంట్లు చెక్క కామమ్మ కుటుంబానికి రూ. 5000 రూపాయలు సోమవారం అందజేశారు. అలాగే టెంకూరు గ్రామానికి చెందిన హిప్ జాయింట్ డిస్లొకేట్ అయిన చలనం కోల్పోయిన 4 వ తరగతి విద్యార్థి లిగుర్రు మదన్ కుమార్ కు చికిత్స నిమిత్తం మందుల కొనుగోలుకు రూ. 5000 అందజేసారు. అభ్యర్థించిన బాధితులకు వీలైనంత వరకు సాయం అందించడం మా లక్ష్యమని, సాయం చేయడం ఒక అవకాశంగా తీసుకుంటానని సంస్థ క్రియాశీల సభ్యులు షణ్ముఖ రావు, భూషణ రెడ్డి , శివారెడ్డి మరియు ఇతర సభ్యులు తెలియజేసారు.

వైభవంగా కోదండ రామాలయం ప్రతిష్ట ఉత్సవాలు

విశాలాంధ్ర -టెక్కలి: మండలం పెదసాన గ్రామంలో మూడు రోజుల నుండి శ్రీ కోదండ రామాలయ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగగా జరుగుతున్నాయి. వేదంపండితుల ఆధ్వర్యంలో హెూమాలు, ఏజ్ఞాలు తో పాటుగా జాలాది వాసం, దాన్యాది వాసం శీరాది వాసం తదితర కార్యక్రమాల ద్వారా విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం సీతారామాచంద్రులకు శాంతి కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తో పాటు పరిసర గ్రామ ప్రజలు, భక్తిలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డా.రంగరాజన్ మీద దాడి చేసిన నేరగాళ్ళను అరెస్ట్ చేయాలి

బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధి భాస్కరభట్ల జగదీశ్వరశర్మ

విశాలాంధ్ర -నరసన్నపేట: చిలుకూరు అలయ ప్రధాన అర్చకులు, డా.రంగరాజన్‌తో పాటు వారి కుమారుడు మీద ఇక్ష్వాకులం అని చెప్పుకునే వీర రాఘవరెడ్డి, అయన ఉన్మాదపు అనుచరులను అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ, అర్చక, పురోహిత సేవా సంఘం, అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘం, విశ్వహిందూ పరిషత్ మట మందిర ప్రతినిధి, భాస్కరభట్ల జగదీశ్వరశర్మ డిమాండ్ చేశారు. మతం పట్ల, ఆధ్యాత్మికకత పట్ల, సనాతన ధర్మం బోధించే మహొన్నత విలువల పట్ల గౌరవం ఉన్న అందరూ ఇటువంటి మతోన్మాద ధోరణుల సంపూర్ణ నిర్మూలనకు గట్టిగా కృషి చేయాలన్నారు. సంప్రదాయ అభ్యుదయశీలిగా, విద్యాధికుడిగా, అధ్యాత్మిక సమన్వయవాది అయిన డా. రంగరాజన్ పై ఇలా దుర్మార్గపూరితమైన దాడికి బరితెగించటం యావత్ హైందవ సమాజానికే తలవంపులన్నారు. డా.రంగరాజన్ పట్ల కనీసం గౌరవం లేకుండా వారి ఇంట్లోకి చొరబడి, దాడికి పాల్పడిన వీర రాఘవరెడ్డితో పాటు దాడి చేసిన వారందరినీ అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భాస్కరభట్ల జగదీశ్వరశర్మ అన్నారు.

నేత్రదానం చేస్తూ మరో ఇద్దరు పిల్లలకు చూపు ఇచ్చిన యువాంత్

పదేళ్ల వయసులోనే బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందిన బాలుడు

కాపుగోదాయవలసలో విషాద ఛాయలు

విశాలాంధ్ర - సంతబొమ్మాలి: శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాలి మండలం కాపుకోదాయవలస గ్రామంలో 10 ఏళ్ల బాలుడు బ్రెయిన్ డెడ్ వ్యాధితో మృతి చెంది, నేత్రదానం చేసి మరో ఇద్దరికి పిల్లలకు శాశ్వత చూపునివ్వగలిగిన మహాదాత 5వ తరగతి చదువుతున్న వాతాడ ఇవాంత్. గత 15 రోజుల నుంచి బ్రెయిన్డెడ్ వ్యాధితో రాగోలు జేమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. దీంతో తల్లి రోజా, తండ్రి చిరంజీవి బంధువులు గుండె కోత భరించలేక కన్నీటి పర్యంతమయ్యారు. విషాద వార్త తెలిసిన గ్రామస్తులు హుటాహుటిన ఆసుపత్రికి చేరి, బోరున వినిపించారు. తోటి విద్యార్థులు తన తోటి అన్న దమ్ముడిలా చిత్రపటాన్ని పట్టుకొని బోరున విలపించారు.



అదే బాధని తట్టుకోలేక కాపు గోదాయవలస గ్రామ యువకులతో పాటు, పరిసర గ్రామాలకు చెందిన యువకులు వందలాది ద్విచక్ర వాహనాలపై శోకతప్త హృదయాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. యువాంత్ మృతదేహం వాహనంలో వస్తుండగా, వెనుక నుంచి ఏడుస్తూ నినాదాలు చేస్తూ గ్రామం వరకు చేరుకున్నారు. బాలుడు మృతి చెందిన విషయాన్ని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి జగన్ మోహన్ రావు ఆసుపత్రికి వచ్చి బాలుడు నేత్రాలను తనిఖీ చేశారు సజీవంగా ఉన్నాయని మరో ఇద్దరు బాలురకు పిల్లలకు శాశ్వత చూపునిస్తాయని అన్నారు. దీంతో కాపుగోదయవలస గ్రామ పెద్దలు, యువకులు మృతి చెందిన తల్లిదండ్రులకు ఒప్పించి అవయవదానం చేయించారు. యువాంత్ పదేళ్ల వయసులోనే మృతి చెందినా మరో ఇద్దరి పిల్లల్లో జీవితాంతం బ్రతికి ఉంటాడని గ్రామ పెద్దలు అన్నారు.

నులిపురుగులు నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-నందిగాం: నులి పురుగుల దినోత్సవం సందర్భం గా నందిగాం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో 19 ఏళ్ల లోపల వయస్సు లోపల ఉన్న బాల, బాలికులైన 4346 మందికి నివారణ మందులు పంపిణీ చేసినట్లు వైద్యురాలు అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో రాజారావు, నందిగాం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రారంభించినట్లు చెప్పారు.

కేజీబీవీ లో ఆల్బండాజోల్ మాత్రలు పంపిణీ...

విశాలాంధ్ర-హిరమండలం/ పాతపట్నం: నులిపురుగుల దినోత్స వం సందర్భంగా పాతపట్నం లోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాల యం లో సోమవారం 240 మంది విద్యార్థునిలకు ఆల్బండాజోల్ మాత్రలు వైద్య సిబ్బంది పంపిణీ చేసినట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ కే సంతోషి తెలిపారు. ఎంపీడీఓ పి చంద్రకుమారి మాట్లాడుతూ సంత్సరం లో ఒక సారి అయినా నులి పురుగు లు మాత్రలు ప్రతీ ఒక్క రు భోజనం అయిన తరువాత వేసుకోవాలని కోరారు. ఆల్బండాజోల్ మాత్రలు వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వైద్యధికారి కే పూర్ణిమ అన్నారు. వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు, ఎ ఎన్ ఎం లు తదితరులు ఉన్నారు.

మహిళా చట్టాలపై విద్యార్థినులు అవగాహన కల్గిఉండాలి

మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ, వెంకటరావు

విశాలాంధ్ర-నరసన్నపేట: మహిళల చట్టాలపై విద్యార్థినులు పూర్తిగా అవగాహన కల్గివుండాలని శ్రీకాకుళం పట్టణ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ, ఎం.వెంకటరావు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పి.జి కళాశాలలో మహిళా పోలీస్ స్టేషన్ సౌజన్యంతో మహిళలపై జరిగే అఘాయిత్యాలు, మోసాలు నివారణ మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్, శాంతిహేమ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్.ఐ, వెంకటరావు మాట్లాడుతూ మహిళలపై జరిగే లైంగిక వేధింపులు, అత్యాచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే నేటి సమాజంలో మాయ మాటలు చెప్పి మహిళను లోబరుచుకొని వారిని అక్రమ రవాణా చేసి, వ్యభిచార గృహాలకు, ఇతర దేశాలకు అమ్ముకునే ముఠాలు ఎక్కువయినాయని, వీటిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటాంటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. అంతేకాక మహిళ రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న గృహ హింస చట్టం, అభయ చట్టం గూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.సి, ఉమారాణి, పాత్రుని లక్ష్మణరావు, అధ్యాపకులు, డా.జి.రవికుమార్ పాల్గొన్నారు.

గుండెపోటుకు అత్యవసర ఔషధం

విశాలాంధ్ర-సోంపేట:గుండెపోటు వచ్చిన రోగులకు అత్యవసరంగా ఇవ్వాల్సిన స్టెమీ ఇంజక్షన్ అందుబాటులో ఉందని బారువ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.బాలకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుండెపోటుకు గురైన వెంటనే వేల ఖరీదైన ఇంజక్షన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుండెపోటుకు గురైన వారు మొదటి గంటలో 108కు ఫోన్ చేసి దగ్గరలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని సూచించారు.

కిడ్నీ బాధితునికి రూ.3లక్షలు సాయం

విశాలాంధ్ర -సోంపేట: సోంపేటకు చెందిన ఆ మిత్రుడి రెండ కిడ్నీలు పాడై కిడ్నీల మార్పిడికి చికిత్స ఖర్చు పెద్ద మొత్తంలో అవుతుందని తెలిసి మిత్రులందరూ కలిసి 3లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని బాధితుడైన మాదుగుల సంతోష్‌కు అందజేసి తమ సేవానిరతిని చాటుకున్నారు.సోంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్‌పై పని చేసిన సంతోష్ కొంత కాలంగా కిడ్నీల సమస్యలతో అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో 1992-97 అతడితో కలిసి చదివిన పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు సహాయాన్ని అందించారు. మిత్రుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

జలజీవన్ మిషన్‌అమల్లో కూటమి ప్రభుత్వం విఫలం

మీసాల రామకృష్ణ

విశాలాంధ్ర-హిరమండలం: స్వచ్ఛమైన తాగునీరు కల్పించాలని హిరమండలం చిన్న కోరాడ వీధికి చెందిన మహిళ లు కోరుకుంటున్నారు. రాష్ట్రంలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించాలని మాజీ సీఎంవైయస్ జగన్మోహన్ రెడ్డి జల జీవన్ మిషన్ కు నిధులు కేటాయించి త్రాగునీటి సమస్య లేకుండా పనులు ప్రారంభించారు. అందులో భాగంగా పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డిశాంతి చొరవతో హిరమండలం మేజర్ పంచా యతీకి కూడా నిధులు కేటాయించడం జరిగింది. ఈ జలజీవన్ మిషన్ ద్వారా కొన్ని పనులను హిరమండలం మండలంలో చేయటం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చాక హిరమండలం మేజర్ పంచాయతీలో చిన్న కోరాడవీధిలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటి కొళాయిలు వేస్తామని త్రాగునీటి పైపులైన్లు పనులను ప్రారంభించి సుమారుగా నాలుగు నెలలు అయినా త్రాగునీరు ఇవ్వలేకపోయారు. ఎప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి తాగునీటి సమస్య లేకుండా చేయాలని హిరమండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల రామకృష్ణసోమవారం డిమాండ్ చేశారు. ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడి ఎక్కువగా చిన్న కోరడ వీధి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే అధికారులు స్పందించి తాగునీరు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు, కోరాడ మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

దేవుడి భూమిలో ఆక్రమణల పర్వం!

అంపురం వద్ద ఎడతెగని వివాదం

చోద్యం చూస్తున్న అధికార గణం

శ్రీరాంపురం, అంపురం గ్రామాల మధ్య ముదురుతున్న వైషమ్యాలు

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: కంచిలి మండలం అంపురం రెవెన్యూ పరిధిలో జాతీయ రహదారి పక్కనే ఇదే మండలం పెద్దశ్రీరాంపురం గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం భూముల్లో ఆక్రమణల పర్వం యధేచ్ఛగా కొనసాగుతుంది. ఈ దేవాలయ భూమి మూడు ఎకరాల 9 సెంట్లు అంపురం సమీపంలో ఉండడంతో ఆ గ్రామానికి చెందిన కొద్ది మంది పెత్తనం చెలాయిస్తూ ఇప్పటికే కొంత ఆక్రమించి అమ్మవారి ఆలయం నిర్మించుకున్నారని అక్కడితో ఆగకుండా ఇతరత్రా అవసరాల పేరుతో మరింత భూమిని కాజేసే ప్రయత్నం చేస్తున్నారని రామలింగేశ్వర దేవస్థానం కమిటీ ఆరోపిస్తుంది.పూర్వం నుంచి రామలింగేశ్వర ఆలయానికి ఎంతో మంది దాతలు విరాళంగా అందించిన మొత్తం మూడు ఎకరాల 9 సెంట్ల విస్తీర్ణం భూమి సర్వే నెంబర్ 209-1బిలోను, అలాగే 209-2 సర్వే నెంబర్లలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి నిర్ధారణ చేసినట్లు తెలుస్తోంది. దేవాలయం అభివృద్ధి దృష్ట్యా ఆలయ కమిటీ వారు సదరు భూములను దశాబ్ధాలుగా సంరక్షిస్తూ యుద్ధప్రాతిపదికన ఆయా స్థలాల్లో వివిధ దుకాణాలు, ఇటుక బట్టీలు నిర్వహణకు అనుమతులు ఇవ్వడం జరిగింది. తద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి కోసం వినియోగిస్తున్నారు. ఇదిలా ఉండగా అమ్మవారి గుడి పేరిట ముందుగా చిన్నపాటి స్థలంలో షెడ్ వేసి క్రమేణా పటిష్టమైన నిర్మాణాలను చేపట్టారు. అక్కడితో ఇరుగ్రామాలకు మధ్య వివాదాలు నెలకొని ప్రస్తుతం తారాస్థాయికి చేరుకున్నాయి. అమ్మవారి ఆలయ నిర్మాణం చుట్టుప్రక్కల బోర్‌వెల్ నిర్మాణం, ధ్వజస్తంభ నిర్మాణం, ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణం ఇలా ఎన్నెన్నో అవసరాలకు రామలింగేశ్వరస్వామి వారి భూములను దౌర్జన్యంగా కబ్జా చేస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంటుంది. దీనిపై రెండేళ్ల నుంచి వివిధ సందర్భాల్లో సమావేశాలు, చర్చలు, సెటిల్‌మెంట్లు తగాదాలు జరుగుతున్నప్పటికీ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఓ పోలీస్ అధికారి ఇంత జరుగుతున్నా కేసు నమోదు చేయడాన్ని పక్కనబెట్టి సెటిల్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా ఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభం నిర్మాణాలకు భారీస్థాయిలో గోతులు తవ్వడంతో రామలింగేశ్వర ఆలయ కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయ భూముల ధరలకు విపరీతంగా రెక్కలు రావడంతో సమీప ప్రజల దృష్టంతా ఆ భూములపైనే పడుతుంది. ఇటువంటి ఆక్రమణలను నివారించి తగాదాలు లేకుండా ప్రశాంత వాతావరణం కల్పించాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. పోలీసులకు, రెవెన్యూ యంత్రాంగానికి పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఇప్పటికీ పరిష్కారం విషయంలో జోక్యం చేసుకోకపోవడం గమనార్హం.

సారవకోట వివిధ ప్రభుత్వ హైస్కూల్లో

నులిపురుగుల మందులు పంపిణీ

విశాలాంధ్ర-జలుమూరు: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పిలుపుమేరకు మండల కేంద్రం సారవకోట లో సోమవారం విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల మందులను మండల విద్యాశాఖ అధికారి మద్దు వెంకటరమణ పంపిణీ చేశారు సారవకోట జిల్లా పరిషత్ హై స్కూల్లో మరియు కేజీబీవీ పాఠశాల నవ తేజ ప్రైవేట్ స్కూల్ లలో ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం ఇటువంటి మందులు పంపిణీ చేయడం మన అందరి అదృష్టమని అన్నారు ఈ మందులు పంపిణీ వలన పిల్లలకు ఆరోగ్యవంతమని ఉన్నారు ఆయనతోపాటు కేజీబీవీ ప్రత్యేక అధికారిని అరుణ నాయుడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆరోగ్యశాఖ పిహెచ్ఎన్ అరవిందు కుమారి పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన దర్గ హై స్కూల్ విద్యార్థులకు నులు

పురుగులు నివారణ మందులు పంపిణీ

విశాలాంధ్ర-జలుమూరు: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సూచనల మేరకు సోమవారం జలుమూరు మండలం చల్లవానిపేట విజ్ఞాన దుర్గ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు జలుమూరు ప్రాథమిక వైద్యాధికారి చల్ల వంశీకృష్ణ మందులు పంపిణీ చేశారు ఈ మందుల వలన శరీరంలో ఎటువంటి యాంటీ వైరస్ చేరిందని అన్నారు ఆయనతో పాటు మండల అభివృద్ధి

అధికారి కే అప్పలనాయుడు మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు ప్రసాదరావు సి హెచ్ ఓ పద్మావతి పర్యవేక్షకులు చిన్న రాజులు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలని పొన్నాడ పద్మ ఆరోగ్య కార్యకర్త చిన్నారావు ఆశా వర్కర్లు పలువురు పాల్గొన్నారు.

నులి పురుగులు మాత్రలు తప్పనిసరి

విశాలాంధ్ర-కంచిలి: కంచిలి జడ్పీ హై స్కూల్ మరియు విజ్ఞాన్ స్కూల్ లో నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్దులకు మాత్రలు ఇచ్చే కార్యక్రమాన్ని ఎంపిడిఓ తిరుమల రావు మరియు ఎం ఈ ఓ శివరాం ప్రసాద్ చేపట్టారు. అలానే కంచిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ టి హరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాల మధ్య గల వారు అందరు ఈ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలి వీటిని వేసుకోవడం వల్ల రక్తం లో హిమోగ్లోబిన్ శాతం తగ్గకుండా ఉంటుందని, మరియు ఆరోగ్యకరమైన పోషకాలు తీసుకున్న ఆహారం నుండి శరీరానికి శత శాతం అందుతాయని చెప్పారు. పొట్టలో నులుపురుగులు ఉండడం అనారోగ్యం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. అందుకు ప్రతీ ఒక్కరూ విధిగా ప్రతీ ఆరు నెలలకు ఒక్కసారి అయినా నులిపురుగుల నివారణ మాత్రలను తీసుకోవాలని చెప్పారు.